ప్రచురణయోగ్యమైనది

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**
**క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి**
**క్రిమినల్ అప్పీల్ నెంబర్– 1032– 2007**

గోరుసు నాగరాజు తండ్రి అప్పారావు — అప్పీలుదారులు

మరియు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం — ప్రతివాదులు

## తీర్పు

**అభయ్ మనోహర్ సప్రే, న్యాయమూర్తి.**

1. ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్ వారు తేది. 15-12-2006నాడు క్రిమినల్ అప్పీలు నెం. 955/2005లో జారీ చేసిన తుది తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా, ముద్దాయిలు ఈ అప్పీలును సర్వోన్నత న్యాయస్థానము వారి న్యాయ సేవా కమిటీ ద్వారా దాఖలు చేసిరి. సెషన్స్ కేసు నెం. 193/2000లో రాజమండ్రి వద్ద , తూర్పు గోదావరి , రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి జారీ చేసిన , 10-06-2005నాటి తీర్పు మరియు ఉత్తర్వులను హైకోర్టు ధృవీకరించింది , దీని ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ , 1860లోని 302 మరియు 201 ( ఇకపై " ఐపిసి" గా సూచిస్తారు ) మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని సెక్షన్ 235(2) క్రింద శిక్షర్హమైన నేరాలకు అప్పీలుదారు (ఎ-1) దోషిగా నిర్ధారించబడెను. (ఇకపై "సి.ఆర్.పి.సి." గా సూచిస్తారు) మరియు అతనికి శిక్ష విధించబడింది సెక్షన్ 302 ఐపిసి క్రింద రూ.200/- జరిమానాతో పాటు జీవిత ఖైదు , చెల్లించని పక్షంలో, ఒక నెల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించడానికి మరియు సెక్షన్ 201 ఐపి సి కింద నేరం చేసినందుకు, అతనికి మూడు సంవత్సరముల కఠిన జైలు శిక్ష రూ.100/- జరిమానాతో పాటు ,

చెల్లించక పోయినచో ఒక నెల పాటు సాధారణ జైలు శిక్షను అనుభవించవలెను. రెండు శిక్షలు ఏక కాలంలో అమలు చేయడానికి ఆదేశించిరి.

2. అప్పీలును పరిష్కరించుటకు, ఇక్కడ కొన్ని సంబంధిత వాస్తవాలను ప్రస్తావించవలసిన అవసరం ఉంది.

3. అప్పీలుదారు (ఎ-1) నలుగురు నిందితులతో (ఎ-2 ,ఎ-3, ఎ-4 మరియు ఎ-5)తో పాటు ఐపిసి సెక్షన్ 201తో చదవబడు 302 కింద దేశీనిడి వెంకటేశ్వరావు @ వెంకటేశ్ అను ఒకరిని హత్య చేసినందుకు విచారణ జరిపారు. రెండవ అదనపు జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి 10-06-2005 నాటి తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా , అప్పీలుదారుని (ఎ-1) దోషిగా నిర్ధారించి , సెక్షన్ 302 ఐపిసి కింద జీవిత ఖైదు విధించాలని మరియు సెక్షన్ 201 ఐపి సి కింద మూడేళ్ల పాటు కఠినమైన జైలు శిక్ష విధించాలని శిక్ష విధించారు. మరియు ఎ-2 , ఎ-3 మరియు ఎ-5 అనే ముగ్గురు నిందితులను నిర్దోషులుగా ప్రకటించారు. ఎ-4 విషయాని కొస్తే , అతను పరారీలో ఉన్నందున , అతని విచారణ వేరు చేయబడింది.

4. ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా , అప్పీలుదారుడు తన శిక్ష విధింపు మరియు శిక్షను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు అప్పీల్ దాఖలు చేశారు. అయితే , ఎ-2 , ఎ3 మరియు ఎ-5 లను నిర్దోషులుగా ప్రకటించినందుకు సంబంధించి ఈ ఉత్తర్వును ప్రశ్నిస్తూ రాష్ట్రం ఎటువంటి అప్పీల్ దాఖలు చేయలేదు మరియు అందువల్ల నిర్దోషులుగా విడుదల చేయుటకు తుది ఉత్తర్వు జారీ చేయబడెను.

5. హైకోర్టు, సవాలు చేయబడిన తన తీర్పు ద్వారా , అప్పీలుదారు (ఎ-1) దాఖలు చేసిన అప్పీలును కొట్టి వేసింది మరియు అప్పీలుదారు యొక్కశిక్ష విధింపు మరియు శిక్షను సమర్థించింది కాబట్టి ఈ అప్పీలును ఈ కోర్టు ముందు అప్పీలుదారు స్పెషల్ లీవ్ ద్వారా దాఖలు చేయడానికి దారి తీసింది.

6. ఈ అప్పీలులో పరిశీలన కోసం తలెత్తు ప్రశ్న ఏమనగా , ఈ సవాలు చేయబడిన తీర్పులో జోక్యం చేసుకొనుటకు ఏమైనా కేసు ఉన్నదా.

7. ప్రారంభంలో, సెషన్స్ జడ్జి మరియు హైకోర్టు , మొత్తం మౌఖిక సాక్ష్యాల ప్రాతి ప్రదికగా అప్పీలుదారు, నేరాలకు పాల్పడినట్లు పేర్కొనడం సముచితం. మరో మాటలో చెప్పాలంటే , ప్రాసిక్యూషన్ చేత ప్రవేశపెట్టబడిన మౌఖిక సాక్ష్యాల ప్రాతి ప్రదికగా రెండు న్యాయస్థానాలు , అప్పీలుదారుపై నేరాన్ని చేసినందుకు అపరాధ రుసుమును నమోదు చేశాయి. మరియు తదను గుణంగా అతన్ని దోషిగా నిర్ధారించాయి.

8. ఇది నేరారోపణ యొక్క నిర్ధారణలు స్వభావంలో ఏకీకృతభావములో ఉన్న కేసు సరియైన సాక్ష్యాధారముల నిర్ధారణలు ఆధారంగా ఉంటాయి, కాబట్టి, ఇటువంటి నిర్ధారణలకు ఈ కోర్టు కట్టుబడి ఉండును. ఏదేమైనా, అప్పీలుదారు ఏ విధమైన ఏకీకృత నిర్ధారణలలో ఏదైనా వక్రబుద్ధి , ఏకపక్షం, అసంబద్ధత లేదా చట్ట విరుద్ధతను చూపించగలిగితే , అటువంటి పరిస్థితులలో ఏకీకృత భావమైన నివేదిక ఉన్నప్పటికి ఈ కోర్టులో ఆ నిర్ణయం ఏకీకృత భావమైనవి ఐనప్పటికి ఈ కోర్టు కట్టుబడి ఉండదు. అందువల్ల, సాధారణంగా పైన పేర్కొన్న మినహాయింపుకు లోబడి అప్పీలులో మూడవ సారి సాక్ష్యాలను పునర్విచారణ కొరకు మళ్ళీ ప్రాతిపదికగా తీసుకోదు.

9. ప్రాసిక్యూషన్ వారు ప్రవేశ పెట్టిన సాక్ష్యాలతో సహ మొత్తం రికార్డును మేము పరిశీలించాము. ప్రాసిక్యూషన్ 33 మంది సాక్ష్యులను విచారించింది. మరియు డిఫెన్స్ ఒక సాక్షిని మాత్రమే విచారించింది. సెషన్స్ జడ్జి మరియు హైకోర్టు పిడబ్ల్యు–8 , పిడబ్ల్యు–11, పిడబ్ల్యు–12, పిడబ్ల్యు–14, పిడబ్ల్యు–28 మరియు పిడబ్ల్యు–31 యొక్క సాక్ష్యాలపై ఆధారపడి నిర్ధారించిరని మేము కనుగొన్నాము. అప్పీలుదారు (ఎ–1) యొక్క శిక్షను నేరారోపణ ఎక్కువగా సంధర్భానుసారమైన సాక్ష్యాలపై ఆధారపడి ఉందని కూడా గమనించవచ్చు.

10. హైకోర్టు సవాలు చేయబడిన తీర్పు యొక్క 5వ పేరాలో , మరణించిన వారి మరణానికి దారి తీసిన పరిస్థితులను మరియు అప్పీలుదారుడు ఈ కేసులోని నేరంతో ఎలా సంబంధం కలిగి ఉన్నాడో గమనించారు గమనించిన పరిస్థితులు :– ప్రధమంగా మరణించిన వ్యక్తి చివరిసారిగా అప్పీలుదారు (ఎ–1)తో కలసి కనిపించాడు. రెండవది అప్పీలుదారు మరియు ఇద్దరూ కలసి విస్కీ బాటిల్ కొనడానికి

మద్యం దుకాణానికి వెళ్లారు , మూడవది , రక్తస్రావం గాయాలతో పిడబ్ల్యు–18 యొక్క ఎండుగడ్డి కుప్ప నుండి శరీరం స్వాధీనం చేసుకొనుట. నాల్గవది అప్పీలు దారుని యొక్క వేలిముద్రలు విస్కీ బాటిల్ (మెక్ డోవెల్ ) మరియు గాజు గ్లాసు మరియు నేరము సంభవించిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న ఇతర వస్తువులు చేతి వ్రాత & వేలిముద్ర నిపుణుడుచే కనుగొనబడ్డాయి. ఐదవది , స్వాధీనం చేసుకున్న అన్ని వస్తువుల స్వాధీనము అప్పీలుదారుడు చెప్పిన మీదట జరిగింది. ఆరవది అప్పీలుదారుడు తనకు మరియు పిడబ్ల్యు–6ల మధ్య కొన్ని సమస్యలను పరిష్కరించమని అప్పీలుదారుడు కోరినందున మరణించిన వ్యక్తిపై కొంత పగ ఉంది , కాని మరణించిన వ్యక్తి కొన్ని కారణాల వల్ల అలా చేయలేకపోయాడు. ఏడవది పైన పేర్కొన్న ఏ ఒక్క పరిస్థితినీ వివరించడంలో అప్పీలుదారు విఫలమయ్యాడు మరియు వివరణ కోరినపుడు నోరు మెదప లేదు.

11. 33 మంది సాక్ష్యుల సహాయంతో ప్రాసిక్యూషన్ పైన పేర్కొన్న ఏడు పరిస్థితులను రుజువు చేసింది. 33 మంది సాక్షులలో , కొందరు ప్రతి కూలంగా మారారు. కానీ ప్రతి కూలంగా మారని వారు పేర్కొన్న ఏడు పరిస్థితుల యొక్క స్థిరమైన కధనము కొనసాగించినారు. మా అభిప్రాయం ప్రకారం , వారి సాక్ష్యము శిక్షను కొనసాగించడానికి సరియైన ఆధారమైనది.

12. ఇది మాత్రమే కాకుండా , మా పరిగణించబడిన అభిప్రాయం ప్రకారం , ప్రాసిక్యూషన్ గుర్తించిన మరియు ఆధారపడిన ఏడు పరిస్థితులు సాక్షీభూతమైన పరిస్థితులు. మరియు అందువల్ల , అప్పీలుదారుని ప్రశ్నార్ధకమైన నేరసంబంధముతో అనుసంధానించడానికి సరైన ఆధారం. వాస్తవానికి మరణించిన వారి మరణానికి దారి తీసిన గొలుసు సంఘటనలు అప్పీలుదారుని సంఘటనల గొలుసులో ఇరికించుటలో ఎట్టి భంగము లేకుండా స్థాపించబడింది.

13. అప్పీలుదారు తరపు న్యాయకోవిదుడు మొత్తం సాక్ష్యాలను తెలుసుకో వాలనుకున్నాడు. మరియు అతను దానిని నిజంగా చేసెను. కాని సాక్ష్యాలలో అత్యవసర వైరుధ్యం లేదా అస్థిరతను ఎత్తి చూపలేకపోయాడు. సాక్ష్యాధారాలలో కొన్ని చిన్న వైరుధ్యాలు లేదా అస్థిరత అత్యవసర సాక్ష్యాలను ప్రభావితం చేయలేవని మరియు మొత్తం సాక్ష్యాలను నమ్మదగనిదిగా విస్మరించడానికి అటువంటి

వైరుధ్యం లేదా అస్థిరత ప్రాతిపదికగా చేయలేమని క్రిమినల్ చట్టం యొక్క స్థూలముగా స్థిరపడిన సూత్రం. మరియు దిగువ ఉన్న రెండు న్యాయస్థానాలు అట్టి సాక్ష్యాలను గమనించినప్పుడు అది పూర్తిగా అ ప్రధానమైనదని విస్మరించిరి.

అందువల్ల, అప్పీలుదారుని తరపు తెలివైన న్యాయవాది వినిపించిన వాదనలు ద్వారా మేము ఆకట్టుకొనబడలేదు ఎందుకంటే ఇది అప్పీలుదారుని నిర్ధోషిగా ప్రకటించుటకు ఈ కేసులోని ప్రశ్నార్ధకమైన నేరాల నుండి విడుదల చేయగల అంశములను చూపలేకపోయెను .

14. పైన పేర్కొన్న చర్చ దృష్ట్యా, అప్పీలులో మాకు విశిష్టత కనుపించలేదు. అప్పీలు విఫలమయినది మరియు తదనుగుణంగా కొట్టివేయబడినది.

..............న్యాయమూర్తి
(ఆర్.కె. అగర్వాల్)

..............న్యాయమూర్తి
(అభయ్ మనోహర్ సప్రే)

న్యూఢిల్లీ,
మార్చ్ 23, 2018

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు /ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.